క్లుప్తంగా

వైభవంగా సాయినాథుని నగరోత్సవం



పురవీధుల్లో సాయినాథుని నగరోత్సవం

నాయుడుపేటటౌన్: పట్టణంలోని అగ్రహారపేటలో ఉన్న షిరిడీ సాయిబాబా మందిరం వద్ద గురుపూర్ణిమ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం రాత్రి సాయి నాథుని నగరోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద ఉదయం బాబాకు పాలాభిషేకం, మధ్యాహ్నం అన్నదానం చేశారు. రాత్రి బాబా ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పుష్పాలంకరణతో నగరోత్సవం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, సాయిసేవదళ్ యువత పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుతో నేల సారవంతం



మాట్లాడుతున్న ఏడీపీఎం పట్టాభిరెడ్డి

చిట్టమూరు : భూమి సారవంతం అయ్యేందుకు రసాయనిక ఎరువులకు బదులు ముందస్తుగా నవధాన్యాలు సాగు చేస్తే నేల సారవంతమై అధిక దిగుబడులు సాధించవచ్చని ఏడీపీఎం పట్టాభిరెడ్డి పేర్కొన్నారు. ఎల్లసిరి గ్రామంలో శనివారం ప్రకృతి వ్యవసాయం ద్వారా నవధా న్య విత్తనాల తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. వన ధాన్యాల కిట్‌లను రైతు భరో సా కేంద్రాల ద్వారా రైతులకు రాయితీపై అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఓ నిరంజన్ కుమార్, ఎన్ఎఫ్ఏ నీలమ్మ, యూనిట్ ఇన్‌చార్జి ధనమ్మ, మాస్టర్ ట్రయినర్స్ బాబాసాహెబ్, సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధిపై దృష్టి

వెంకటగిరి రూరల్: మండలంలోని పంచాయతీల అభివృద్ధిపై అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ తంబిరెడ్డి తనుజారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని మండల కార్యాలయంలో పంచాయతీ అడ్వాన్స్‌ఇండెక్స్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 2030వ సంవత్సరానికి 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్, డిప్యూటీ ఎంపీడీఓ కేవీ రమణయ్య మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో క్యాన్సర్ నిర్మూలన



పింక్‌బస్‌లో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

పెళ్లకూరు: స్క్రీనింగ్ పరీక్షల ద్వారా క్యాన్సర్ వ్యాధిని తొలిదశలో గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల పూర్తిగా నిర్మూలించవచ్చని వైద్యాధికారి డాక్టర్ సుజాత పేర్కొన్నారు. తిరుపతి వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పెళ్లకూరు, చెంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద పింక్ బస్ క్యాంపులు నిర్వహించారు. తద్వారా క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. మహిళలకు రొమ్ము క్యాన్సర్, మామోగ్రామ్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్, పురుషులకు నోటి క్యాన్సర్ నిర్ధారణ కోసం పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజ్, డాక్టర్ జితేంద్ర, డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్‌కు ఎస్ఐ గోపాల్

చిల్లకూరు: గూడూరు రెండవ పట్టణ ఎస్ఐగా పని చేస్తున్న గోపాల్‌యాదవ్‌ను వీఆర్‌కు పంపినట్లు గురువారం ఆదేశాలు అందినట్లు శుక్రవారం తెలిసింది. ఆయన వ్యవహార శైలి వివాదాస్పదంగా ఉండడం, పలు నోటీసులకు వివరణ ఇవ్వకపోవడంతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆయన్ను వీఆర్‌కు పంపుతున్నట్లు ఆదేశాలిచ్చినట్లు సమాచారం.

గాజుల అలంకరణలో నాగార్పమ్మ



చిట్టమూరు: మండల పరిధిలోని ఎల్లూరు గ్రామంలో వెలసిన గ్రామ దేవత నాగార్పమ్మ ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం గ్రామ దేవత నాగార్పమ్మకు మంగళవాయిద్యాలతో పుట్ట బంగారంతో అభిషేకం చేసి, గాజుల అలంకరణ చేశారు. మధ్యాహ్నం అమ్మవారికి పొంగళ్లను నైవేద్యంగా సమర్పించారు.

చికెన్ ధరలు		12.07.2025
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు		
బ్రాయిలర్ లైవ్	:	119
లేయర్ లైవ్	:	112
బ్రాయిలర్ చికెన్	:	216
బ్రాయిలర్ స్కిన్‌లెస్	:	240
లేయర్ చికెన్	:	190

అయ్యోర్లే లేని మోడల్ స్కూల్

- వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత
- 50 మందికి ఒక్కరే టీచర్



దగ్గవోలు మోడల్ స్కూల్లో బోధిస్తున్న ఉపాధ్యాయుడు



దేవులపల్లి మోడల్ స్కూల్‌లో బోధిస్తున్న ఏకోపాధ్యాయుడు

దక్కిలి: పేద విద్యార్థులకు అతి దగ్గరలో విద్యను అందించాలన్న లక్ష్యానికి రాష్ట్ర ప్రభుత్వం గండి కొడుతోంది. విద్యార్థులకు అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వం నాడు–నేడు పేరుతో పాఠశాలకు మౌళిక వసతులు కల్పించింది. అయితే నేడు మోడల్ స్కూల్ పేరుతో కొన్ని పాఠశాలలో ఏకోపాధ్యాయులే దిక్కుగా మారాయి. మరి కొన్ని పాఠశాలలో అరకొరగా ఉపాధ్యాయులు ఉన్నారు. దక్కిలి మండలంలో 18 మోడల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేశారు. అయితే మోడల్ స్కూల్‌ను అయ్యోర్ల కొరత వేధిస్తుంది. దగ్గవోలు ఈస్ట్ ప్రాథమిక పాఠశాల, మెయిన్ పాఠశాలను కలిపి మోడల్ స్కూల్ ఏర్పాటు చేశారు. ఇందులో 70మంది విద్యార్థులు విద్యనభ్యసిసున్నారు. ఆరుగురు ఉపాధ్యాయులు పని చేయాల్సి ఉండగా ఒక్కరే పని చేస్తున్నారు. పాతనాలపాడు (కమ్మవారిపల్లి) ప్రాథమిక పాఠశాలను కొత్తనాళ్లపాడు దళితవాడ, భీమవరం పాఠశాలలను కలిపి పాతనాలపాడు ప్రాథమిక పాఠశాలను మోడల్ స్కూల్ చేశారు. ఇందులో 50 మంది విద్యార్థులకు నలుగురు ఉపాధ్యాయులు పని చేయాల్సి ఉండగా ఏకోపాధ్యాయుడు పని చేస్తున్నారు. దేవులపల్లి మోడల్ స్కూల్‌లో 50మంది విద్యార్థులకు ఒక్కరే పని చేస్తున్నారు.

విలీనంతో ఉపాధ్యాయుల కొరత

దక్కిలి మండలంలో పాఠశాలల విలీనం పేరుతో 18 మోడల్స్ స్కూల్‌ను ఏర్పాటు చేశారు. అయితే మోడల్ స్కూల్‌లో విద్యార్థులు ఎక్కువ మంది ఉండడంతో ఉపాధ్యాయుల కొరత ఏర్పడుతోంది. వారికి నాణ్యమైన విద్యను బోధించలేక పోతున్నారు. ఏకోపాధ్యాయుడు పని చేస్తున్న మోడల్ స్కూల్ అయ్యోరు ఏదైనా అత్యవసర సమయాల్లో పాఠశాల మూత పడే పరిస్థితి ఏర్పడుతోంది. అంతేగాక పలు గ్రామాల్లో విలీనం పేరుతో దూర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు పాఠశాలలకు రాలేక అవస్థలు పడుతున్నట్లు విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల్లో ఉన్న బేసిక్ ప్రైమరీ స్కూల్స్‌లో కూడా ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. దీంతో సీఆర్పీలు, ఉపాధ్యాయులను డిప్యుటేషన్‌లపై నియమిస్తున్నారు.

> **ఉపాధ్యాయుల కొరతపై డీఈఓ దృష్టికి తీసుకెళ్లాం**
> మండలంలో ఏర్పాటు చేసిన మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు కొరత ఉన్న మాట వాస్తవం. ఈ విషయాన్ని తిరుపతి డీఈఓ దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో ఉపాధ్యాయులు నియమించి కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం.
> – కే వెంకటేశ్వర్లు, ఎంఈఓ, దక్కిలి



ఘనంగా ఈయూ ఆవిర్భావ దినోత్సవం



మాట్లాడుతున్న యూనియన్ నేతలు

వెంకటగిరి (సైదాపురం) : పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డిపో కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.యూనియన్ డిపో గౌరవ అధ్యక్షులు నక్కా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్టీసీలో మొట్టమొదటి కార్మిక సంఘం ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావించి, దిగ్విజయంగా 74 వసంతాలు పూర్తి చేసుకుందని తెలిపారు. జోనల్ సంయుక్త కార్యదర్శి కె రవికుమార్ మాట్లాడుతూ గతంలో ఈయూ పోరాటాల ఫలితంగా నేడు ఉద్యోగులు మంచి జీతభత్యాలు పొందుతున్నారన్నారు. డిపో కార్యదర్శి వైవి ప్రసాద్, డిపో కమిటీ నాయకులు ఎల్‌వీఎస్ఆర్ కృష్ణారావు, ఎస్‌డి సతీష్, ఏ మోహన్, జీకే కుమార్, ఎంఆర్ ప్రసాద్, సాయి శంకర్, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

గూడూరురూరల్ : పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద శుక్రవారం ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. సీనియర్ మెకానిక్ కామ్రేడ్ శాంతకుమార్ చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సుబ్రమణ్యం రాజు, డిపో అధ్యక్షుడు వై.వి.నారాయణ, చెంగయ్య, వై.వి.ఎస్.రాజు, శివారెడ్డి, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

చిన్న కుటుంబం.. చింతలేని కుటుంబం



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, వైద్య సిబ్బంది

సైదాపురం: చిన్న కుటుంబం చింతలేని కుటుంబమని మండల వైద్యాధికారి డాక్టర్ జనార్దన్ పేర్కొన్నారు. ప్రపంచ జనాభా నియంత్రణా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం జనాభా నియంత్రణపై అవగాహన ర్యాలీ చేశారు. వైద్యాధికారిణి డాక్టర్ శ్రావణి సిబ్బంది పాల్గొన్నారు.

అధిక జనాభాను నియంత్రించాలి

రాపూరు: అధిక జనాభాతో దేశానికి అనర్థాలేనని మండలంలోని వేపినాపి పీహెచ్‌సీ వైద్యులు రాజకుమారి పేర్కొన్నారు. వేపినాపి గ్రామంలో శుక్రవారం ర్యాలీ, మానవహారం నిర్వహించారు.

జనాభా పెరుగుదలలో సమతుల్యత అవసరం

గూడూరురూరల్ : అభివృద్ధి, పర్యావరణ సమతుల్యానికి అనుకుగుణంగా జనాభా పెరుగుదల ఉండాలని ఎస్.కె.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.శివప్రసాద్ తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఎస్.కె.ఆర్.కళాశాలలో జనాభా నాణ్యత–ఆర్థిక అభివృద్ధి అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ పీర్‌కుమార్, గోవింద సురేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.విజయ మహేష్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై.శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో కార్మికుడి మృతి

నాయుడుపేట టౌన్: మండల పరిధిలోని మేనకూరులో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన కార్మికుడు విద్యుత్ షాక్‌తో మృత్యువాత పడ్డాడు. పోలీసుల కథనం మేరకు యూపీకి చెందిన జీ పాశ్వాన్(27)అతని తమ్ముడు రోహిత్ ఆరు నెలల కిందట గ్రీన్‌ల్యామ్ పరిశ్రమలో కార్మికులుగా చేరారు. అద్దె ఇంట్లో ఉంటున్నారు. గురువారం రాత్రి ఇంటికి చేరుకన్న పాశ్వాన్ తన చేతిలోని బ్యాగును ఇనుప హుక్‌కు తగిలించడంతో దానికి విద్యుత్ సరఫరా జరిగి షాక్‌కు గురై పడిపోయాడు. అతడిని నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

నవధాన్యాలపై అవగాహన

వాకాడు: నవ ధాన్యాలు, ఇతర పప్పు దినుసుల కిట్ల తయారీపై శుక్రవారం వాకాడులో అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం మాట్లాడుతూ నవధాన్యాలు, ఇతర పప్పు దినుసులతో కలపి సాగు చేయడం వలన భూములు సారవంతంగా మారి అధిక దిగుబడులు లభిస్తాయన్నారు.

అర్హుల ఓటు నమోదు చేయాలి

బాలాయపల్లి(సైదాపురం): అర్హులైన వారికి ఓటు నమోదు చేయాలని ఎన్నికల శిక్షణాధికారి సయ్యద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో తహశీల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం బీఎల్‌ఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారు.

దారికి అడ్డంగా గోడను కట్టేశారు

నాయుడుపేటటౌన్: 40 ఏళ్లకు పైగా ఉన్న దారికి అడ్డంగా గోడ నిర్మాణం చేపట్టారని మా సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని భూపయ్య కాలనీ చెందిన గిరిజనులు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీని వేడుకున్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు పేరిట శుక్రవారం ఎమ్మెల్యే భూపయ్య గిరిజన కాలనీలో పర్యటించారు. 40 ఏళ్లకుపైగా గిరిజన కాలనీకి ఉన్న దారికి అడ్డంగా పట్టణానికి చెందిన కూటమి నాయకులు గోడను నిర్మించారని చెప్పారు. నిర్మించి ఉన్న గోడను ఎమ్మెల్యేకు చూపించారు. దీంతో దారి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చి వెళ్లిపోయారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, విద్యుత్ శాఖ ఏఈ శివ శంకర్, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం

చిల్లకూరు: మండలంలోని వల్లిపేడు గ్రామంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. వల్లిపేటయ్య స్వామి వేడుకల్లో భాగంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేసి పొంగళ్లు సమర్పించారు. అనంతరం సీతారాముల శాంతి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. వివాహం కాని వారు ఉత్సవ తలంబ్రాల కోసం పోటీ పడ్డారు.

హుండీ ఆదాయం రూ.3 లక్షలు

నాయుడుపేటటౌన్: స్థానిక గ్రామ దేవత పోలేరమ్మ ఆలయంలోని హుండీ కానుకలను శుక్రవారం లెక్కించారు. మొత్తం 3,36,238 రూపాయలు ఆదాయం వచ్చినట్లు గూడూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ బాబు తెలిపారు.

అదుపుతప్పి మోటారు సైకిల్ బోల్తా



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తులు

రాపూరు: మండలంలోని ఓబులాయిపల్లి వద్ద శుక్రవారం మోటారు సైకిల్ అదుపు తప్పి బోల్తా పడిన సంఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలైనట్లు స్థానికులు తెలిపారు. మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన ముగ్గురు బద్వేల్‌నుంచి రాపూరుకు మోటారుసైకిల్లో బయల్దేరారు. రాపూరు–పెంచలకోన మార్గంలో అదుపు తప్పి పడిపోవడంతో శీనయ్య, పవన్‌కు తీవ్రగాయాలు కాగా మరొకరికి స్వల్పగాయాలైనట్లు తెలిపారు. 108కి సమాచారం అందించడంతో ఇద్దరిని చికిత్స నిమిత్తం రాపూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు వివరించారు.

అదుపు తప్పిన లారీ

కలువాయి(సైదాపురం): మండలంలోని కుల్లూరు – వెంకటరెడ్డిపల్లి జంక్షన్ మధ్య ఉన్న హైవే పై వెళ్తున్న లారీ అదుపు తప్పి కాల్వలోకి దూసుకెళ్లింది. మార్బుల్ లోడ్‌తో బద్వేల్ నుంచి రాపూరుకు బయల్దేరిన లారీ డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

మాజీ మంత్రి ఇంటిపై దాడి హేయం



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వాకాడు: మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై టీడీపీ గూండాలు చేసిన దాడి హేయమైన చర్య అని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం వాకాడులోని తన నివాసంలో వాకాడు, కోట, చిట్టమూరు మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, టీడీపీ గుండాలతో రాజకీయ స్వభావమే మారిపోయిందన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని రామ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కోట, వాకాడు, చిట్టమూరు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

వెంకటగిరి రూరల్ : పట్టణంలోని 132 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు డీఈఈ ముని రవిచంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ మరమ్మతుల్లో భాగాంగా వెంకటగిరి పట్టణం, రూరల్, దక్కిలి, బాలాయపల్లి మండలాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

నాయుడుపేటలో

నాయుడుపేటటౌన్: నాయుడుపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ ఏఈ ఎన్ శివ శంకర్ శుక్రవారం తెలిపారు. సబ్‌స్టేషన్‌ల మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. నాయుడుపేట పట్టణంలోని అగ్రహారపేట, కోళ్లఫారమ్, అవని అపార్టుమెంట్, కాళహస్తి బైపాసు రోడ్డు, హెచ్‌పీ పెట్రోలు బంక్, రాజగోపాలపురం, శ్రీరామ్ నగర్, ఆశోక్ నగర్, జువ్వలపాళెం, విన్నమాల గేట్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

కోట: విద్యానగర్‌లోని సబ్‌స్టేషన్‌లో చేపడుతున్న మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీ చిన్నయ్య తెలిపారు.

డీవీ సత్రంలో రేపు

దొరవారిసత్రం : దొరవారిసత్రం, పూలతోట, తల్లంపాడు ప్రాంతాల్లోని 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలో పాత కండక్టర్ మరమ్మతుల్లో భాగంగా ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యహ్నం 2 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని స్థానిక ఏఈ జగదీష్ తెలియజేశారు. వినియోగదారులు సహరించాలని ఆయన కోరారు.

పోలేరమ్మ సేవలో డీఎస్పీ

వెంకటగిరి రూరల్: వెంకటగిరి శక్తి స్వరూపిణి శ్రీపోలేరమ్మతల్లిని గూడూరు డీఎస్పీ గీతాకుమారి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు.

ఉద్యోగులకు ఒక రోజు శిక్షణ

దక్కిలి: మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులకు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు నరసింహులు, చైతన్య మాట్లాడుతూ పంచాయతీ పురోగతి సూచిక యాక్షన్ ప్లాన్‌పై అవగాహన కల్పించారు. ఎంపీపీ గోను రాజశేఖర్, వ్యవసాయశాఖ అధికారిణి శిరిషా, డీటీ ప్రసన్న, ఏపీఎం జమునారాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పరిమళ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

వెంకగటగిరి రూరల్: వెంకటగిరి తహసీల్దార్ నరసింహారావును గిరిజన సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు తలపల మల్లికార్జున్, ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు గద్దల మునెయ్య శుక్రవారం వెంకటగిరి తహసీల్దార్ కార్యాలయంలో వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి



ఏడుకొండలు(ఫైల్)

పెళ్లకూరు: మండలంలోని పెన్నేపల్లెకు చెందిన మాజీ సర్పంచ్ కోవూరు ఏడుకొండలు(46) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం తదితరులు ఏడుకొండలు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతునికి భార్య తులసి, కుమారులు రాకేష్, హర్షిత్ ఉన్నారు.

సత్య సాయి రథయాత్ర

చిల్లకూరు : పుటపర్తిలోని సత్య సాయి బాబా చూపించిన ప్రేమ మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించి శాంతి సహనం కలిగి ఉండాలని సత్య సాయి ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. గురు పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం గూడూరు పట్టణంలోని సత్య సాయి మందిరం ఆధ్వర్యంలో సాయి ప్రేమ రథయాత్రను వైభవంగా నిర్వహించారు.

రాజకీయాల్లో విష సంస్కృతికి బీజం



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, వైఎస్సార్‌సీపీ నాయకులు



నెల్లూరులో ప్రసన్న కుమార్ రెడ్డిని పరామర్శిస్తున్న సంజీవయ్య, సత్యనారాయణరెడ్డి

చిల్లకూరు: ఉమ్మడి నెల్లూరు జిల్లా రాజకీయాల్లో విష సంస్కృతికి కూటమి ప్రభుత్వం బీజం వేసిందని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అన్నారు. పట్టణంలోని సనత్ నగర్‌లో ఉన్న ఆయన నివాసంలో శుక్రవారం నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రన్న కుమార్‌రెడ్డి ఇంటిపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. ఇది నెల్లూ రాజకీయ చరిత్రలో మాయని మచ్చగా నిలిచిందన్నారు. రాజకీయాలలో విమర్శలు, ప్రతి విమర్శలు సాధారణమని, అయితే విమర్శలకు బదులివ్వలేని వారు ఇలా రౌడీలతో దాడలు చేయించారని పేర్కొ న్నారు. దాడికి పాల్పడిన వారు సీసీ కెమెరాలను ధ్వంసం చేసినప్పటికి చుట్టు పక్కల వారు తీసిన వీడియోలను పోలీసులకు అప్పగించినా, ఇప్పటివరకు పోలీసులు కేసు నమోదు చేయక పోవడం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. దాడి జరిగిన ఇంటికి కూత వేటు దూరంలోనే జిల్లా పోలీస్ కార్యాలయం ఉందని, ఆ రోజు రొట్టెల పండగ కావడంతో సుమారు 3 వేల మంది పోలీసులు బందోబస్తులో ఉన్నారని గుర్తుచేశారు. అదే సమయంలోనే పసన్న ఇంటిపై దాడి జరుగుతుందని పోలీసులకు సమాచారం ఇచ్చినా వారు తాపీగా వచ్చి దాడులు చేస్తున్న వారిని బయటకు పంపిన పోలీసులు పాత్రపై కూడా అనుమానాలున్నాయని చెప్పారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ గూడూరు పట్టణ, రూరల్, కోట, కన్వీనర్లు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్‌రెడ్డి, పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, నాయకులు మెట్టా రాధాక్రిష్ణారెడ్డి, కామిరెడ్డి కస్తూర్‌రెడ్డి, రాజారెడ్డి, గోపియాదవ్, పూర్ణచంద్ర, రామాంజనేయులు, దయాకర్, సర్వే పల్లి శీనయ్య,రఫీ,జయరామయ్య, జలీల్ పాల్గొన్నారు.

> **నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం**
> సూళ్లూరుపేటలోని సత్యసాయి కల్యాణ మండపంలో పార్టీ నాయకులతో శనివారం సమావేశం నిర్వహించనున్నట్లు కిలివేటి సంజీవయ్య తెలిపారు. చంద్రబాబు మోసాలను ప్రజల్లో తీసుకెళ్లేందుకు చేపట్టే కార్యక్రమాలపై సమావేశంలో సమీక్షించనున్నట్లు తెలిపారు.

పచ్చ గూండాలపై చర్యలేవీ?

నాయుడుపేటటౌన్: మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటి వద్ద విధ్వంసం సృష్టించిన పచ్చ గూండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. నెల్లూరులోని నల్లపరెడ్డి ఇంటికి శుక్రవారం వెళ్లి ప్రసన్న కుమార్ రెడ్డిని పరామర్శించారు. వారు మాట్లాడుతూ ప్రసన్న కుమార్ రెడ్డిని హత్య చేసేందుకు గూండాలు మారణాయుధాలతో దాడి చేయడం దారుణామన్నారు. వీరి వెంట స్థానిక నాయకులు రఘునాయుడు, వివేక్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి గంగమ్మ కొలుపు



గుడి వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణ

రాపూరు: మండల కేంద్రంలో గంగమ్మ తల్లి కొలుపు శనివారం నుంచి ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 12వ తేదీ ఉదయం 7 గంటలకు వీర గంధం, రాత్రి 7 గంటలకు గంగపట్టి నిలుపుదల, 9 గంటలకు గంగపట్టి ఊరేగింపు, 13వ తేదీ ఉదయం నుంచి గ్రామ పొంగళ్లు సాయంత్రం 6 గంటలకు బద్దిగౌరై తదితర కార్యక్రమాలు నిర్వహించన్నుట్లు వివరించారు. కొలుపు సందర్భంగా విద్యుత్ దీపాలంకరణ భారీగా ఏర్పాటుచేశారు.